**కె. ఎల్. ప్రసాద్**

తలుపుమీద మెల్లగా చప్పుడు చేశాను.

నా గుండె వేగంగా కొట్టుకో నారంభించింది. చేతుల్లో వణుకు.

లోపలినుంచి ఎవరో పలికారు. ఆడ గొంతు. నాలో ఉద్వేగం మరింత హెచ్చింది. ఆత్రత క్షణక్షణానికీ పెరిగి పోతూ, నాలో ఒక విధమైన విస్సత్తువ కలిగిస్తోంది.

పదేళ్ళ — పదేళ్ల తరవాత నా పిల్లల్ని చూడబోతున్నాను. నా పిల్లలు— రమ, రాము! పెద్దవాళ్లయి ఉంటారు.

తలుపు తెరుచుకుంది. ఎదురుగా రాజ్యం! రాజ్యమేనా? నా ఆశ్చర్యానికి అంతు లేదు.

"రాజ్యం!" వణుకుతున్న గొంతుతో జీరగా అన్నాను.

కొత్తగా చూసింది ఆమె. నన్ను పోల్చుకోవాలని ప్రయత్నిస్తున్నాయి ఆమె కళ్ళు.

ఆ చూపులు ... అవి ... అవి ... ఆమె రాజ్యం కాదు — రమ!

"రమా! నేనూ ... నాన్నని!"

ఆమె కళ్ళు ఒక్కసారిగా వెలిగాయి. "నాన్నా!" అంది అస్పష్టంగా. ఆ అస్పష్టమైన పిలుపు వెనక కొన్ని యుగాల నిరీక్షణ ఉంది. ఆవేదన ఉంది.

'నాన్న!' పదేళ్ల తరవాత వింటు న్నాను, ఈ పిలుపుని. పదేళ్ల తరవాత— నా చిట్టి రమ ... ఎంత పెద్దదయిందీ! అన్నీ రాజ్యం పోలికలే!

ఏ మాటా రావటం లేదు నా నోటి నుంచి. తడబడుతున్నాను. ఒక అపరి చితుడిలా అలా చూస్తూ నిలబడి పోయాను.

"లోపలికి రా, నాన్నా!" ఆ కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోంది.

నా చిట్టితల్లి కళ్లలో నీళ్ళు.

"బాగున్నావా, తల్లీ!" తల ఊపింది నెమ్మదిగా. రెండు కన్నీటి బిందువులు జారాయి.

నా కళ్లలో నీళ్ళు నిండాయి. ఒక్క క్షణం మసక మసగ్గా అనిపించింది.

లోపలికి నడిచాను. నాలో ఆవేశం ఇంకా తగ్గలేదు. రమ పైటచెంగుతో కళ్ళు తుడుచుకుని, కుర్చీ చూపించింది, నన్ను 'కూర్చో' మని సైగచేస్తూ.

రాజ్యం కూడా అలాగే తుడుచుకునేది పైటచెంగుతో కళ్లని.

"కూర్చో, నాన్నా!" మారాం చేస్తున్నట్టుగా అంది. నా చిట్టి తల్లి ఎంత మారాం చేసేది?

కూర్చున్నాను. రమ లోపలికి వెళ్లింది. అదే నడక. రాజ్యం చాలా అందంగా నడిచేది.

చుట్టూ చూశాను. చిన్న ఇల్లు. నేను కూర్చుని ఉన్న గదికి రెండే ద్వారాలు. ఒకటి వీథిలోకి; రెండవది లోపలికి. గోడలకి పాత ఫొటోలున్నాయి.

ఒక ఫొటోలో నేను, రాజ్యం— పెళ్లినాటి ఫొటో.

రాజ్యం! ఎంత అందంగా ఉండేది! పెళ్లిలో రాజ్యాన్ని చూసి మురిసి పోయాను.

రాజ్యం! పేరు తలుచుకోగానే నాలో రక్త ప్రసారం ఎక్కువవుతున్నట్టుగా ఉంది. చాలా ఇష్టపడి పెళ్లి చేసు కున్నాను రాజ్యాన్ని.

ఆ పక్కనున్న ఫొటోలో నేను, రాజ్యం, రమ, రాము. నాచిన్న కుటుంబం. అందరి మొహాల్లో చిరునవ్వు, ఆనందం. ఆ నవ్వులూ, ఆ ఆనందం ఇప్పు డేమయ్యాయి?

లేదు— రాజ్యం మొహంలో ఆనందం లేదు. నిస్పృహ నిండిన నవ్వు.

కానీ, ఆ ఆనందం వేరు.

ఈ పదేళ్ల కాలం నా జీవితాన్ని నాశనం చేసింది. నేనే చేజేతులా నాశనం చేసుకున్నాను.

"మజ్జిగ తాగు, నాన్నా!" ఆలోచనల నుండి తేరుకుని రమ వైపు చూశాను.

రమ కళ్ళు నాకు ఎన్నో విషయాలు చెబుతున్నట్లుగా ఉన్నాయి. పదేళ్ల తరవాత నన్ను చూస్తోంది, కొత్తగా. ఆ కొత్తలో పాతగా చూస్తోంది.

గ్లాసు అందుకున్నాను.

ఉదయం లేవగానే రమ నాకు కాఫీ అందించేది. నేను ఏ పని చెప్పినా చేసేది. ఎప్పుడూ నా చుట్టూ తిరిగేది. పెద్ద ఆరిందాలా నన్ను మందలించేది. కానీ ...

నేను నిషాలో ఉన్నప్పుడు నా ఛాయ లకి కూడా వచ్చేది కాదు. తల్లి వెనక దాక్కునేది. అప్పుడు రమకి పన్నెండేళ్ళు. ఇప్పుడు ఎంత పెద్ద దయిందీ!

రాజ్యం! ... రాజ్యం కూడా ఇలాగే ఉండేది. ఎంత అందంగా ఉండేది!

ఒక్క గుక్కలో తాగేసి గ్లాసు అందించాను.

రమ కుర్చీ తెచ్చి నా పక్కనే కూర్చుంది. పదేళ్ళ కిందట నా ఒళ్ళో కూర్చునేది.

ఇప్పుడు పెద్దదైంది.

"రాము ఏడీ?"

"కాలేజీ కెళ్ళాడు. అయిదుకల్లా వస్తాడు."

"అవును, కాలేజీలో చదువుతున్నాడు కదూ?" అవునని తల ఆడించింది. ఇంకా నా వైపు ఆశ్చర్యంగా చూస్తోంది.

ఏదో చెప్పాలని నోరు తెరిచాను. మాట వెలికి రాలేదు. దుఃఖం ముంచు కొస్తోంది నాలోంచి. ఆపుకుంటు న్నాను. తండ్రిగా నేను విస్మరించిన బాధ్యతని రమ స్వీకరించింది. తమ్ముణ్ణి కాలేజీలో చదివిస్తోంది. గర్వంగా చూశాను నా తల్లి వైపు.

రమని బాగా చదివించాలనీ, గొప్ప ఇంటి కోడల్ని చేయాలనీ కలలు కనేవాణ్ణి.

ఏమయ్యాయి ఆ కలలు? నా కలల సంపత్తు నెవరో దోపిడీ చేశారు.

"నాన్నా!"

"ఏం, తల్లీ?"

"ఇంకా నువ్వు రెండేళ్ళుండాలి కదా?" సందేహంగా అడిగింది.

చిన్నగా నవ్వాను.

"మీ నాన్న మంచివాడని రెండేళ్ల ముందుగా పొమ్మన్నారు."

"మరి నువ్వు వస్తున్నట్టుగా నా కెందుకు ముందుగానే రాయలేదు?" చిన్న కోపంతో అడిగింది.

మురిసిపోయాను ఆ సురిపానికి. ఇన్నాళ్లకి మళ్లీ ఆ ఆనందాన్ని రుచి చూస్తున్నాను.

"నా చిట్టితల్లిని ఒక్కసారిగా ఆశ్చర్య పరచాలని." అభినయంతో అన్నాను.

గలగలమని నవ్వేసింది రమ.

రాజ్యం ఎప్పుడూ ఇలా నవ్వలేదు. ఇలా నవ్వించాలని చాలా ప్రయత్నించాను. నిజంగా ప్రయత్నించానా?

"నా ఉత్తరాలు చదివి ఏమనుకునే వాడివి, నాన్నా?"

"ఏమనా? 'నా బంగారు తల్లి ఎంత పెద్దదయిందో!' అని విస్తుపోయే వాణ్ణి."

రమ తలమీద చెయ్యి వేసి నిమిరాను. నా కళ్ళు చెమ్మగిల్లాయి. రమ తల దించుకుంది.

"ఏడుస్తున్నావా? ఛ! ఏమిటిది? చిన్న పిల్లలా?" నా ఆవేదనని భరించలేక అరచేతుల్లో మొహాన్ని దాచుకుని బావురు మంది.

"ఊరుకో, రమా, ఊరుకో! నే నొచ్చే శానుగా — ఊరుకో." కష్టం మీద ఏడుపుని దిగమింగుకుంటూ అన్నాను.

"అమ్మ గుర్తు వచ్చింది, నాన్నా!" ఛెళ్ళున మొహం మీద కొట్టినట్టయింది నాకు.

తల్లికోసం రమ ఏడుస్తోంది. రాజ్యం! రాజ్యం! ఎ క్కడున్నావ్?

"నా కెప్పుడూ నీ గురించి, రాము గురించి ఆలోచనే నమ్మా! మీ అమ్మ నన్ను మార్చేసింది. ఆ క్షణం నా కళ్ళ లోనే ఉండి నన్ను పూర్తిగా మార్చేసింది. పశువులా ప్రవర్తించేవాణ్ణి కదూ? ఇక ఎప్పుడూ ..." మరి చెప్పలేక పోయాడు.

"లే, నాన్నా! స్నానం చేద్దువుగానీ లే. వంటకూడా అయిపోవచ్చింది. భోజనం చేసి విశ్రాంతి తీసుకో. రాము రాగానే నిన్ను లేపుతాను."

"రాము పెద్దవాడయ్యాడు కదూ?"


"నీకన్నా పొడవుగా తయా రయ్యాడు." బిగ్గరగా నవ్వేశా నా మాటలకి.

రమకూడా నవ్వేసింది. ఎన్నాళ్ళకి ఈ తృప్తి!

స్నానానికి లేచాను.

చిన్న ఇల్లు. బయట గది తరవాత, ఒక చిన్న వంట గది, దానికి అనుకునే ఒక స్నానాల గది ఉన్నాయి.

చిన్న సంసారం అయినా, ఒక రకం పెద్ద ఇంట్లోనే ఉండేవాళ్లం. మంచి ఉద్యోగం ఉండేది నాకు. అందమైన భార్య, రత్నాల్లాంటి ఇద్దరు పిల్లలు — అన్నీ నాశనం అయ్యాయి. నేను చేజేతులా పాడుచేసుకున్నాను.




నా కోపం, నా ఆవేశం నన్ను తినేశాయి.

స్నానం చేసి భోజనానికి కూర్చున్నాను. చాలా శ్రద్ధగా వడ్డించింది రమ.

కొసరి కొసరి నా చేత తినిపించింది. ఏవేవో మాట్లాడింది. ఎక్కువగా చిన్నప్పుడు నాతో ఆడుకున్న విషయాలే.

నేను వెళ్ళిపోయిన తరవాత ఎన్ని కష్టాలు అనుభవించారో నా పిల్లలు! మళ్ళీ ఈ నాడు ఇలా ఒడుదుడుకులు లేకుండా సాగుతూందంటే ...

"ఏ ఆఫీసులో పని చేస్తున్నావు, అమ్మా?"

"ఆర్. అండ్ బి. లో."

"ఆఫీసు కెళ్ళవూ?"

"సెలవు చీటీ పంపించాను పక్కింటి కుర్రాడిచేత."

ఏదో అడగాలని, ఏవేవో చెప్పాలని ఇంకేవేవో అడుగుతున్నాను.

గుండె లోపలి మాటలని పైకి అనలేకపోతున్నాను.

'ఇక నువ్వు పనిచెయ్యద్దు. రెక్కలు ముక్కలు చేసుకునైనా మీ ఇద్దర్నీ సుఖపెడతాను. పిచ్చితల్లీ! కన్నబిడ్డల్ని చేజేతులా కష్టాలపాలు చేశాను. ఇక ఈ కష్టాలు ఉండవు. విన్నూ, రాముని నేను సుఖపెడతాను. మీ నాన్న చాలా మారిపోయాడు, రమా!' అని లోలోపల వెయ్యిసార్లనుకున్నాను.

పైకి అనలేకపోతున్నాను.

"ఏమిటి, నాన్నా, ఆలోచిస్తున్నావ్? భోజనం చెయ్యి. ఊఁ!"

తల ఆడించి మౌనంగా భోజనం ముగించాను. నా కోసం అప్పటికే రమ పక్క సర్ది ఉంచింది. రమని పిలిచి ఏదో చెప్పాలనుకున్నాను. కానీ ... మెల్లగా పడుకున్నాను. రమ వంట ఇంట్లో గిన్నెలు సర్దుతున్న చప్పుడు వినిపిస్తూంది.

ఎంత ఆపుకున్నా నాలో ఆలోచనలు విజృంభిస్తున్నాయి.

ఒకటికాదు, రెండుకాదు — పది సంవత్సరాలు — నా జీవితాన్ని తారుమారు చేశాయి. మత్తులో, ఒళ్ళు తెలియని ఆవేశంలో చేసిన పనికి శిక్ష పన్నెండేళ్ళ జైలు శిక్ష! పన్నెండేళ్ళు— పన్నెండేళ్ళ శిక్ష చాలా నేను చేసిన పనికి? ఏవీ ఆ పన్నెండేళ్ళు? మంచితనానికి బహుమతి రెండేళ్ళు. రెండేళ్ళ ముందుగా విడుదల. ఎందుకీ మంచితనం? ముందు లేదా? పదేళ్ళ శిక్ష నేర్పిందా? నిజంగా ఈ శిక్షే నా మార్చిందీ? నా లోని ఈ మార్పుకి, ఈ సహనానికి కారణం శిక్షా? రాజ్యం కాదా? రాజ్యం! అవును, రాజ్యం నన్ను మార్చింది. ఈ పదేళ్ళలోనూ అనుక్షణం నా జ్ఞాపకాల్లో జీవించి, నా కళ్ళలో వెలిగి, నన్ను శాసించి మార్చింది. నన్ను మార్చేసింది.


రాజ్యం! రాజ్యం లేని నా జీవితం ఏదీ? ఏదీ నా రాజ్యం?

రమ ... రమలాగే ఉండేది రాజ్యం — కాదు — రాజ్యంలాగే ఉంది రమ — కాదు — ఎవరు? ... ఎవరు? రమ ... రాజ్యం ... ఎవరు?

రాజ్యాన్ని నేను మరిచిపోలేదు. కానీ, రాజ్యం రూపం రమని చూసిన తరవాతే నాకు గుర్తుకొచ్చింది. ఏం? ఎందుకు రాజ్యం రూపాన్ని మరిచిపోయాను? రాజ్యాన్ని మరిచిపోలేదే! మరిచిపోలేదు.

రాజ్యం రూపురేఖలు నాలో, నా హృదయంలో మరుగున పడ్డాయి.

రాజ్యం నా మనసులో నిరంతరం కనిపిస్తున్నా, రూపం మరుగుపడింది. జైలుకి వెళ్ళిన కొన్నాళ్ళవరకూ ఆమె రూపం మనసులో మెదిలేది. రాను రాను ఆ రూపం అస్పష్టం కాసాగింది.



ఆ పైన ఒక వెలుగుగా, ఒక వెలుగు ముద్దగా మాత్రమే అనిపించేది. ఆ తరవాత అనుభూతి మిగిలింది. నా హృదయంలో రాజ్యం మిగిలింది. రూపం అస్పష్టమైంది. ఇప్పుడు రమని చూడగానే —

ఈ పదేళ్ళలోనూ ఒక్క రాజ్యమే నా జ్ఞాపకాల్లో కదిలింది?

పేకలు! ?

ఏభయి రెండు ముక్కలు, జోకర్— జోకర్ సైతం అన్నీ గుర్తున్నాయి.

నా జీవితాన్ని కాటువేసిన ఆ ఏభయి మూడు తలల కాలనాగు స్వరూపం, సమగ్ర రూపం నాకు గుర్తుంది — ఇప్పటికీ!

ఈ పదేళ్ళలోనూ ఒక్కసారి కూడా పేకల్ని చూడలేదు. తాకలేదు. మరెలా గుర్తున్నాయి? రాజ్యాన్నిమాత్రం చూశానా? రాజ్యం, పేకలు — రెండూ ఒకటేనా? అనుక్షణం రాజ్యం నన్ను అవహించింది. అనుక్షణం పేకలు నా చేతిలో ఉన్నాయి. నా మనసులో నాట్యం చేశాయి.

నాలో నేనే — నాకు నేనై — నలుగురినై — పదిమందినై — పదేళ్ళు దీర్ఘంగా ఆడాను. అన్నీ ఆటలూ నావే! అన్నీ గెలుపులూ నావే! నేనే గెలిచాను! నేనే గెలిచాను!

నేను పెద్ద ఆటగాణ్ణి! అన్ని రహస్యాలు, అన్ని చమక్కులు నా చేతి వేళ్ళ కొనని ఉన్నాయి. ఇప్పుడు నన్నెవరూ గెలవలేరు. రవి, రాఘవరావు, రాజారాం— అందరికన్నా నేనే బాగా ఆడగలగాను. నా ఆస్తి మళ్ళీ నా దవుతుంది. నా రాజ్యం మళ్ళీ నా దవుతుంది.

రాజ్యం! ... రాజ్యం! ... ఏదీ? ... ఎక్కడుంది? చాలా అందమైంది నా రాజ్యం. రమలాగే అందంగా — రమ అందంగా — నా కూతురు — రమ— రాజ్యం — ఒకటే నడక — అదే నవ్వు— అదే పోలిక — రాజ్యం — పేకలు — రక్తం — కసి — నవ్వు — పీపా— గాజుముక్కలు — అబ్బా! రమ— అందం — రాజ్యం ... రాజ్యం ... పెళ్ళి ... శోభనం ... అబ్బా ... రాజ్యం! ...

* * *

ఏదో పెద్ద కలకలం వినిపించి కళ్ళు తెరిచాను. చుట్టూ మసక మసగ్గా ఉంది. చీకటి పడుతూంది. కొన్ని క్షణాలవరకూ నా మెదడు మొద్దుబారి పోయినట్టుగా అనిపించింది. నే నెక్కడున్నానో అర్థం కాలేదు. అస లెందుకు మెలుకువ వచ్చింది!

క్రమంగా అన్నీ గుర్తుకు రాసాగాయి. రమ, రమ ఏదీ?

పక్క గదిలోంచి— వంట ఇంట్లోంచి కటువైన మాటలు వినిపించాయి.

"పిల్లే దక్కయ్యా! ఈ ఒక్క విషయంలో నువ్వెన్ని చెప్పినా నేను వినను. ఒప్పుకోను. నాన్న! నాన్నట నాన్న! సిగ్గులేక ఏ మొహం పెట్టుకుని వచ్చాడిక్కడికి? అసలు మనంఇక్కడున్నట్లు ఎలా తెలిసింది?"

ఆ మాట్లాడుతున్నది రాము కాదు కదా? రాముడే! కానీ, నేను భయపడినంతా జరిగింది. రాము నన్ను స్వీకరించే స్థితిలో లేడు. ఏ కొడుకూ నా లాంటి తండ్రిని ఆదరించడు. కానీ, రమ?

"నేనే ఉత్తరం రాశాను." రమ మాటలు మెల్లిగా వినిపించాయి. సంజాయిషీ చెప్పుకుంటున్నట్టుగా ఉన్నాయి.

"నాన్నకి నువ్వు ఉత్తరం రాశావా?" రాము మాటలు ఆశ్చర్యంగా వినిపించాయి. రాము ఏడుపు వినిపించింది, నా హృదయాన్ని తూట్లు తూట్లుగా పొడుస్తూ.

నా కళ్ళ నుండి కన్నీళ్ళు జారుతున్నాయి. రమ కూడా ఏడుస్తూందా?

"ఎందుకు రాశా వక్కయ్యా? నా కెందుకు చెప్పలేదు? ఎలా రాయగలిగావు? మరిచిపోయావా? మనం — మనం ఎందు కిలా అయ్యాం? నాన్నకాదా కారణం? మన జీవితా లిలా బజారుపాలు ఎందుకయ్యాయి? ఒక హంతకుడికి ..."

"కొంచెం మెల్లగా మాట్లాడరా. నాన్న నిద్ర లేస్తే, ఈ మాటలు విని..."

"బాధపడతాడా? నాన్న బాధపడతాడని నువ్వు బాధపడుతున్నావా? బాధపడనీ? ఇంకా బాధపడనీ! నువ్వూ, నేనూ ఈ పదేళ్ళుగా అనుభవిస్తున్న దుర్భర నరకాన్ని తను కూడా చూడనీ! అక్కయ్యా! గత జీవితాన్ని మరిచిపోయి ఎలాగో బతుకుతున్నాం. దా న్నంతటినీ తిరగతోడి, ఒక హంతకుడి కొడుకుగా బతకటం నా కిష్టం లేదు. అసలు, నాన్నకి నా హృదయంలో స్థానం లేదు. అతని ఉనికినే నేను భరించలేను. నా మాట వినక్కయ్యా! ఈ చదువు మానేస్తాను. ఏదో ఉద్యోగం సంపాదిస్తాను. నిన్ను సుఖపెడతాను. ఇప్పటికే నా కోసం నువ్వు ..."

"అలా అనకు, రామూ! నేనేం నీకోసం త్యాగం చెయ్యటం లేదు. నువ్వు లేకపోయి ఉంటే — ఒంటరిగా నేనుమాత్రం ఎందుకు? నా బతుకు ఇలాగే రాసి ఉందేమో! నువ్వనుకున్నంత సులభం కాదు జీవించటం. ఆడతనం ఒక శాపం, రామూ! మంచో, చెడో ఎలాగో బతుకు ఈడుస్తున్నాం. ఇంకేం చేయాలో తెలియక బతుకుతున్నాం. ఇంకో రెండేళ్ళు ఊరుకుంటే, నీ చదువు పూర్తయి ... అప్పటిదాకా ... రామూ! నాన్న పూర్తిగా మారిపోయాడు. నీకు తెలియదు, రామూ, నాన్న మనకోసం చాలా పరితపిస్తున్నాడు. చిన్నప్పుడు — అప్పటికి నువ్వు చాలా చిన్నవాడివి. నాన్న క్షణం కూడా విడిచి పెట్టేవాడు కాదు నన్ను. కానీ, తాగుడుకీ,

పేకాటకీ బానిసై — ఆ రెండు వ్యస నాలే నాన్నని, మన కుటుంబాన్ని నాశనం చేశాయి. ఆ తాగిన మైకంలో — ఆ వ్యసనంలో నాన్న ..."

రమ మాటలు ఏడుపులో కూరుకు పోయాయి. నా కన్నీళ్లతో తలగడ తడిసి పోతూంది. మళ్లీ రమ మాటలు వినిపించాయి.

"నాన్న జైలుకి వెడుతూ పసి పిల్లాడిలా ఏడ్చాడు నన్ను పట్టుకుని. తను చేసిన పాపానికి ఆ క్షణంలోనే ప్రాయశ్చిత్తం అనుభవించాడు. నాన్నంటే నాకు అప్పుడు ఎలాగో అనిపించి తన చేతుల్లించి విడిపించుకు వచ్చేశాను. నా కన్నీ గుర్తున్నాయి, రామూ! అప్పుడు నాకు నాన్నంటే చాలా ద్వేషం కలిగేది. కానీ, రోజులు గడిచే కొలదీ నా ఆలోచనలు నాన్నమీదే ఉండసాగాయి. జైలులో ని మాత్రం ఆత్మీయత లేకుండా జీవితం గడుపుతున్న నాన్నకి ఆమాత్రం మన శ్శాంతి కలగజేయాలని, నేనే నాన్న ఉండే జైలు అడ్రెసు కనుక్కుని ఉత్తరం రాశాను. మూడేళ్ళుగా నాన్నకి ఉత్తరాలు రాస్తున్నాను. నాన్న ఎంతో ఆత్మీయంగా జవాబులు రాసేవాడు. ఎప్పుడూ మనిద్దరి గురించి అడిగేవాడు. అందోళన పడేవాడు. నేనే ధైర్యం చెబుతుండేదాన్ని. ఉత్తరాలతో ఆయనకి ఊరట కలిగించే దాన్ని. తమ్ముడూ! నా జీవితం ఎలాగో గడుస్తోంది. కోరుకుంటేమాత్రం తప్పుకోగలనా? నీ గురించి త్యాగం చేశాననుకోవద్దు. పరిస్థితులు అలా చేశాయి. నువ్వయినా ఉన్నతుడివి కావాలని నా కోరిక. నువ్వు పెద్ద ఆఫీసరువి కావాలి. ఒక మంచి అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకుని కాపురం చెయ్యాలి. నేను నా మిగిలిన జీవితాన్ని ..."

"హూ! పెళ్లి! నాకు!? పిచ్చి అక్కయ్యా! నీ జీవితాన్ని కాల్చుకుని నాకు పెళ్లి చెయ్యాలని తొందరపడుతున్నావా? అక్కయ్యా! నువ్వే లేకపోయి ఉంటే —" వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు రాము.

ఈ రోజు నా కళ్ళారా చూస్తున్నాను — క్షణికావేశంలో నేను చేసిన పాపానికి ఎన్ని నిండు జీవితాలు ఎలా బలి అయ్యాయో ఈ రోజు చూస్తున్నాను.

"ఊరుకో, రామూ! నాన్నకి ఏ విషయాలు తెలియకూడదు. తెలిస్తే —"

"తెలియకుండా దాచగలననే అనుకుంటున్నావా, అక్కయ్యా? నేను పిరికివాణ్ణి, బలహీనుణ్ణి! తెలిసినా భరించగలుగుతున్నాను. అనుక్షణం బాధతో, ద్వేషంతో, కసితో, అవమానంతో మండే నా గుండెకి పిరికితనం మందు పోసి ఊరడిస్తున్నాను. అక్కయ్యా! నా మాట విను—నాన్న ఇక్కడ ఉంటే నేను భరించలేను. నాన్నని చూసినప్పుడల్లా నాకు ... పద్దక్కయ్యా పంపించేయి. నేను వెళుతున్నాను."

"ఎక్కడికి?"

"ఈ రాత్రి ఇక్కడ ఉండలేను. ఎక్కడో పడుకుని ఉదయం వస్తాను. ఈ లోగా నాన్నని పంపించేయి. నే నుండలేను. వెళుతున్నా నక్కయ్యా!"

"రామూ! నాన్న నిన్ను చూడాలని..."

"లేదు. నా కిష్టం లేదు."

వాళ్లిద్దరూ నేను పడుకున్న గది లోనికి వస్తున్నట్టనిపించింది. నేను గోడ వైపు తిరిగి పడుకుని ఉన్నందువల్ల నా మొహం వారికి కనిపించదు. నా కన్నీటి చారలు కనిపించవు. నేను మేలుకుని ఉన్నానని తెలియదు. నా వీపు మాత్రం కనిపిస్తుంది.

"రామూ!" మెల్లిగా పిలిచింది రమ.

"ఏమి టక్కయ్యా?"

"ఈ రాత్రి రావటానికి వీలుపడదని నాయుడుగారికి చెప్పు."

నా మెదడు ఒక్కసారిగా మొద్దుబారి పోయింది.

నాయు డెవరు? రమ—రమ వెళ్లటం ఏమిటి? రమ! ఓరి దేవుడా! ఎంతపని చేశావు! నా పాపానికి ఇంత పెద్ద శిక్ష వేశావా? ఏన్నేం చేయలేక నా పిల్లల మీద కసి తీర్చుకున్నావా? రమ! నా రమ — నా రాజ్యం ప్రతిరూపం — నాయుడు —

రాము నిట్టూర్పు బరువుగా విని పించింది.

రమ తలుపు వేసింది. నా దగ్గరికి వస్తూంది. ఆ అడుగుల శబ్దంలో కూడు కుని ఉన్న విషాదం అంతా వినిపిస్తూంది.



ఇటీవల విజయవాడ ఇన్‌కంటాక్స్ రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవంలో క్లబ్ సభ్యులు ప్రదర్శించిన 'కొడుకు పుట్టాల' నాటికలో ఒక సన్నివేశం. వి. వీరభద్ర రావు, కుమారి డి. ఉమ.

కళ్ళు మూసుకున్నాను. ఏడుపు బిగపట్టుకున్నాను.

"నాన్నా!" నా భుజంమీద చెయ్యి వేసి కుదిపింది.

నిద్ర నటించాను. రెండుసార్లు పిలిచ నేను నిద్రలో ఉన్నాను కాబోలు, నిట్టూర్చి వెళ్లిపోయింది. కళ్ళు తెరి చాను. గదిలో చీకటి ఎక్కువవుతూంది రాత్రి మొదలయింది.

రమ దీపం వెలిగించింది. ఆ దీపం వెలుగులో నా నీడ గోడమీద వికృతంగా పెద్దదిగా పడి నాకే భయం కలి గిస్తూంది.

రాజ్యం! చూడు ఎలా అయిందో రమ — మన రమ — నా చిట్టి రమ తల్లి — నాయుడు — దుర్మార్గుడు— ఎందు కిలా చేసింది? ఎందు కిలా చేశావు రమా? రాజ్యం! ఎందు కిలా చేశావు? ఆ దుర్మార్గుణ్ణెందుకు పెళ్ళాడావు? మ నానవే చేసుకుని ... రమ — రమ పెద్ద చదువులు చదివించాలని, పెద్ద ఇంటి కోడలుగా చెయ్యాలని ... కానీ .. నాయుడు ... నాయుడు చేతిలో రమ .. నిర్జీవంగా — రబ్బరు బొమ్మలా — రాజ్యంలాగే చలనం లేకుండా ... రాజ్యం భగవంతుడా! ఇది చాలా అన్యాయం నేను చేసిన పాపం కన్నా నువ్వు విధించి శిక్ష పెద్దది ...

నా కన్నీటి వెచ్చదనం నా చెంప తెలుస్తూంది. చాలా రాత్రయింది కాబోలు. దీపం చిన్నదిగా వెలుగుతూంది ఏ అలికిడీ లేదు. మెల్లగా పక్కకు తిరి చూశాను. రమ నేలమీద చాప, దుప్పటి పరిచి పడుకుని ఉంది.

రాజ్యం నాకు దూరంగా అలా పడుకునేది. ఆ భుజాలు—ఆ నడుం— ఆ పాదవు — అన్నీ రాజ్యం పోలికే రాజ్యం చాలా అందంగా ఉంది — ఉండేది!

నా శరీరం కంపించసాగింది. కాళ్ళలో వణుకు. ముక్కుల్లోంచి, చెవిలోంచి వే గాలులు వస్తున్నట్టుగా, జ్వరం వచ్చి నట్టుగా అనిపిస్తూంది. లేచి నిలబడ్డా మెల్లగా. కాళ్ళు నిస్సత్తువగా ఉన్నాయి ముందుకి నడిచాను.

రాజ్యం! రాజ్యం నాతో అలిగి పడు కుంది. కాదు, నేను కసిరితే దూరం పోయి పడుకుంది. ఏడ్చి ఏడ్చి నిద్ర పోయింది. ఎంత అందంగా ఉంది నా భార్య! నా రాజ్యం. రాజ్యం!

రాజ్యాన్ని సమీపించాను. ఆ అం మైన మొహంమీద దీపం వెలుగు వెలుగులో రాజ్యం — కాదు, రమ! నా చిట్టితల్లి రమ పడుకుని ఉంది. రాజ్య

ఇలాగే పడుకునేది. ఇలాగే కాళ్ళు ముడుచుకుని పడుకునేది. రాజ్యం! ఇక విన్నెప్పుడూ తిట్టను. కొట్టను. నిజం! ... రమ!

కొన్ని క్షణాలు అలాగే నిలబడి పోయాను. చుట్టూ చూశాను. మళ్ళీ చూసే అవకాశం నాకు లేదా? రమని విడిచిపెట్టి వెళ్ళిపోతున్నాను. విడిచి ఉండగలనా? ఈ పరిస్థితిలో రమని విడిచి... ఈ పరిస్థితిని బాగుచేయలేనా? నాకు ధైర్యం లేదా? పిరికివాణ్ణా? నా రాజ్యాన్ని శాశ్వతంగా — నా రమని మళ్ళీ చూడలేనా?

నిశ్శబ్దంగా అక్కణ్ణుంచి కదిలాను.

* * *

బజారు కొచ్చాను. ఇంకా కొన్ని కొట్లు తెరిచే ఉన్నాయి. వస్తున్నప్పుడు గమనించలేదు. కానీ, చాలా మారిపోయింది ఊరు! అన్నీ మారిపోయాయి. వర్షం పడి ఆగిపోయిందేమో? వీధిదీపాల కాంతి పడి బురదనీళ్ళు కూడా మెరుస్తున్నాయి. వాతావరణం అదో రకంగా ఉంది. చల్లగా ఉంది. ఇలా చల్లగా ఉన్నప్పుడు—

ఛీర్స్, రంగా! కొంచెం నీళ్ళు కలుపుకో. ఫరవాలేదోయ్, విస్కీ మనకి నీళ్ళు... నవ్వులు... అబ్బ!— చెప్పావా, కొంచెం నీళ్ళు కలుపుకో— అందరూ వినాలొహో! మన రంగడికి వచ్చే నెల్లో పెళ్ళి. మన రంగడు పెళ్ళికొడుకాయెనే! ఒరేయ్, రంగా! పెళ్ళాన్ని చూశావురా? ఓ రంభలా ఉంటుంది— ఒరేయ్, ఒరేయ్, రంభనకురోయ్, డేంజర్ . . నవ్వులు . . చప్పట్లు. . .

గోలగోలగా సినిమా గ్రామఫోను రికార్డులు వినిపిస్తున్నాయి. అరిగిపోయిన పాటలు. ఎదురుగా 'హేపీ కార్నర్' బోర్డు. చాలామంది వెళుతున్నారు. వస్తున్నారు. అటు నడిచాను.

'హేపీ కార్నర్'! హాయికేంద్రం! హాయ్!—హాయ్! చూడూ, నీ పేరేమిటి? మరేం అనుకోకు— మనం కొంచెం 'రఫ్'గా మాట్లాడతాం. నువ్వు చాలా అందంగా ఉన్నావ్. భయపడకు! ఎక్కువ తాగనులే! కొంచెం గొంతు తడుపుకుంటేనేగాని మజా రాదు. మజా! రా! అరె, ఏడుపెందుకు? ఛస్! నీ పేరు రాజ్యం కదూ? 'కింగ్‌డమ్' బాగుంది. రా! భయంలేదు—మొగుణ్ణేగా, కమాన్! — ఏమిటలా చూస్తున్నావ్? మాట్లాడవేం? కమాన్! టాక్! ఛీ! ఫో అవతలకి. . .

ఎదురుగా బోర్డుమీద డాన్సు బొమ్మలు. 'సినీ రికార్డింగు డాన్సు... టికెట్టు పావలా!' టిక్కెట్టు తీసుకుని లోపలి కెళ్ళాను. అప్పటికే ఆట మొదలయింది. స్టేజీమీద ఇద్దరమ్మాయిలు —అర్ధనగ్నంగా— సినిమాపాటకి లయగా — ఎందు కలా ఊగుతున్నారు? ప్రేక్షకులు ఉద్రేకపడుతున్నారు. ఈలలు వేస్తున్నారు. చప్పట్లు కొడుతున్నారు. ఎవడో అరుస్తున్నాడు. వాళ్ళింకా ఊగుతున్నారు. ముందుకీ, వెనక్కీ! అందులో ఒకమ్మాయి అందంగా ఉంది. రమ అందంగా ఉంది. రమకూడా నాయుడు ముందు. . .

ఉండలేక బయటికి వచ్చేశాను. ఎక్కడికి వెళ్ళాలి?

ఎక్కడికి వెళుతున్నారు? నీ కెందుకు? పేకాటలో ఇలా డబ్బంతా తగలేసి— షటప్! నీ బాబు సొమ్మేం నేను ఖర్చు పెట్టటం లేదు.

అక్కడే ఒక పక్కగా కొన్ని గుంపులున్నాయి. ఒక్కొక్క దగ్గర ఒక్కొక్క గుంపు. అటు నడిచాను ఆసక్తిగా. అది 'గాంబ్లింగ్ సెంటర్!' రకరకాల జూదాలు. రంగుల మీద జూదం. గుర్రం, మేక, పులి బొమ్మల మీద జూదం. ఆఠీన్, క్లబ్స్, డయమండ్, స్పేడ్‌ల మీద జూదం.

"రండి, సార్, రండి! షూటింగ్ గేమ్! రూపాయికి రూపాయి. రెండుకి రెండు—పదికి పది— లక్కీ ఛాన్స్!" ఒక ఆట దగ్గర ఒకతను అరుస్తున్నాడు. అది 'డార్ట్ గేమ్!' ఎదురుగా బోర్డు మీద చిన్న చిన్న రంగుల గళ్ళు. తెలుపు, నీలం, ఆకుపచ్చ, ఎరుపు.

ఎరుపు— గాజుముక్కలు— రక్తం — సీసా. . .

"రండి, సార్, రండి! మీ దెంత, సార్? పెద్దబాబుగారిది రెండు రూపాయలు. ఏ కలర్, సార్? 'బ్లూ!' ఇంకా, ఇంకా— కళ్ళజోడు బాబు 'గ్రీన్' మీద రూపాయి. రండి, సార్! ఇంక రావాలి, సార్!. . . బంద్! షూట్! జాగ్రత్తగా చూసి షూట్ చేయండి, సార్!"

ఒకతను 'డార్ట్' తీసుకుని నూటిగా విసిరాడు. ఎరుపులో తగిలింది.

"లక్కీ రెడ్!"

'రెడ్!' ఎరుపు— రక్తం!. . .

"తీసుకోండి, సార్! రూపాయికి రూపాయి."

రూపాయి!

వాది పది రూపాయలు 'బ్లైండ్!' 'వ్వాట్! చెన్ రుపీస్ బ్లైండ్!' ఓ.కె. వాడికూడా అంతే! ఇరవై— ఇరవై 'బ్లైండ్!' రంగారావు చాలా జోరుగా ఉన్నాడు, గురూ! రంగా! తాగిన మైకంలో ఉన్నావు, జాగ్రత్త! 'డామిట్, నథింగ్! — వాది ఇరవై 'బ్లైండ్!' షో! పోయింది! ఒక్క నిమిషంలో రెండు వందలు— గుడ్‌బై! వస్తాను. వెళ్ళిపోతావా? బోర్డు తిప్పేశావా?. . . నవ్వులు. 'డోన్ట్ లాఫ్!' ఇప్పుడే వస్తా. పిడి పెళ్ళాం దమ్మిడీ రాల్చదు— ఎవడికోసం? ఒరేయ్, రంగా! జాగ్రత్త, తూలుతున్నావ్! నో, నో! ఫరవాలేదు! ఇప్పుడే వస్తాను— రాజ్యం! రాజ్యం! తలుపు తీయి! రాజ్యం, తలుపు తీయి! తలుపుమీద దబదబ దబదబ. . .

"రండి, సార్, రండి! 'ట్రై యువర్ లక్ ఎగైన్!'. రూపాయికి రూపాయి. రెండుకి రెండు— అయిదు కయిదు— పదికి పది. 'కమాన్, సార్!' పెద్దబాబుగారిది 'బ్లూ'లో అయిదు, కళ్ళజోడు బాబు 'గ్రీన్'లో పది. నాయుడుగారిది 'రెడ్'లో రెండు. . ."

నాయుడు— నాయుడుబావ — రాజ్యం! రాజ్యంబావ! — రాజ్యం!— ఇస్తావా? లేదా? నే నివ్వను. అంతా హారతి కర్పూరంలా తగలేశారు. పేకాటకీ, తాగుడికీ అంతా ధారపోశారు. చివరికి... చివరికి నా మంగళసూత్రం మీద, ఛీ! . . . తెల్లన లెంపకాయ. . . కొట్టండి, చంపండి. అప్పటికైనా మీ మత్తు దిగుతుంది. నాన్నా! అమ్మని కొట్టకు, నాన్నా!. . . ఏడుపులు. . . రాజ్యం జుత్తు పట్టుకుని గోడకేసి. . .

"రండి, సార్! ఇంకెవరయినా ఉన్నారా?"

"వాది రూపాయి, ఎరుపులో." నోటు తీసి ఇచ్చాను.

"నోటు పనికి రాదు, సార్ కౌంటరు కెళ్ళి 'ఛిప్స్' తెండి, సార్!"




రూపాయి ఎందు కిచ్చాను? నేను ఆడతానా? ఆడాలనుకుంటున్నానా?

నన్ను కొట్టండి, చంపండి— చంపుతాను, నిజంగా చంపుతాను. రాక్షసీ! నన్ను పెళ్ళి చేసుకుని నా జీవితం పాడు చేశావు. నేను పాడు చేశానా? రాత్రనక, పగలనక తాగి తందనాలాడి— అవును, తాగుతాను, నా ఇష్టం, నా ఇష్టం వచ్చినట్టు తాగుతాను. నీ రక్తం తాగుతాను. తే! ఆ గొలుసు తే!. . . ఏడుపులు. గోడకి అందుకుని భయంతో రమ, రాము. ఊరుకోండి! ఏడిస్తే చంపేస్తాను— చంపేయండి! పిల్లల్నీ, నన్నూ కలిపి చంపేయండి— రాస్కెల్! ఏమన్నావ్?. . . సీసా— గాజుముక్కలు — రక్తం!. . .

కౌంటర్లో రూపాయ లిచ్చి 'ఛిప్స్' తీసుకున్నాను. నే నిప్పుడు ఆడతానా? ఆడితే రాజ్యం క్షమిస్తుందా? రమ క్షమిస్తుందా? రమ!

రమ, నాయుడు— నాయుడు గదిలో రెండు రూపాయలు— నాయుడుబావ...

మరి నన్నెందుకు పెళ్ళి చేసుకున్నావ్? అంత ప్రేమించిన దానివి నీ బావనే




డాల్ఫిన్‌లకు, మానవునికీ చాలా దగ్గర సన్నిహిత సంబంధం ఉంది. ఇవి ఒకప్పుడు భూమిమీదనే నివసించేవనీ, కాలక్రమేణ ఉనికి, భద్రత కోసం నీటి జీవనానికి అలవాటు పడ్డాయనీ శాస్త్రజ్ఞులు చెబుతారు. వీనికి తగ్గట్టుగా దీని శరీరం మార్పులు పొందిందికూడా! నీటిలో సులువుగా కదలడానికి ముందు కాళ్ళు తెడ్లవలె మార్పు చెందినవి. తోక బలిష్ఠమవుగా, ముందు కాళ్ల వేళ్లన్నీ కలిసిపోయి మార్పు చెందినవి

'డాల్ఫిన్' అనే ఈ పదం ఇటు చేపలలోనూ, అటు స్తన్యజంతువులలోనూ వాడబడుతుంది. 'చేపలలో 'కారిఫెనా హిప్పురస్' (కారిఫెనీడా కుటుంబం) ఉష్ణమండల ప్రాంతంలో ఎక్కువగా కనిపిస్తుంది. ఇండియాలో తూర్పు తీరంలో ఉంటుంది. దీని శరీరం అందమైన రంగుల పొలుగులతో కప్పబడి ఉంటుంది. పైభాగం బూడిదరంగు గాను, ప్రక్కలు, క్రిందిభాగం బంగారవు రంగులోనూ ఉంటుంది. వీపుమీద ఎక్కువగా నీలపుమచ్చలు ఉంటాయి. దీని మాంసం చాలా రుచిగా ఉంటుంది.

స్తన్య జంతువులకు చెందిన 'డాల్ఫిన్' మూడు కుటుంబాలలో కనిపిస్తుంది. 'ప్లెటనిస్టిడే', 'డెల్ఫినిడే', 'స్టెనిడే'. చివరి రెండు కుటుంబాలలోనే అసలైన డాల్ఫిన్ చేరుతుంది. మొదటి కుటుంబంలో 'పార్పాయిస్' చేరుతుంది. డాల్ఫిన్‌కు 160 నుండి 200 వరకు పండ్లుంటే, పార్పాయిస్‌కు 80 నుండి 100 వరకే ఉంటాయి. డాల్ఫిన్లు పార్పాయిస్ కంటే బాగా పెద్దవిగా ఉంటాయి. అదీ భేదం!

డాల్ఫిన్లు దక్షిణ అమెరికా, చైనా, ఇండియాలో గంగా, బ్రహ్మపుత్రలలో కనిపిస్తాయి. సముద్రాలలో కనిపించే డాల్ఫిన్లు 'టర్సియాప్స్ ట్రంకేటస్', 'డెల్ఫినస్‌డెల్ఫిస్' మొదలనవి.

డాల్ఫిన్స్ గురించి గ్రీకులకూ, రోమన్లకు బాగా తెలుసనీ, వీటి గురించి వారు కథలు చెప్పేవారనీ తెలుస్తుంది. వీటి చురుకు తెలివి, పరిస్థితులకు అన్వయించుకునే మనస్తత్వం, నేర్చుకునే శక్తి శాస్త్రజ్ఞులను బాగా ఆకర్షించాయి. ఇవి చిన్న చేపలను తిని జీవిస్తాయి. సాధారణంగా వీటికి రోజుకు 50 పౌన్ల ఆహారం అవసరం. తమ ఆహారాన్ని సంపాదించేటప్పుడు ఇవి చాలా క్రమశిక్షణతో వ్యవహరిస్తాయి. ఒక చేపల గుంపును సాధారణంగా పది డాల్ఫిన్లు చుట్టుముడతాయి. ముందు ఒకటి కొంత ఆహారం అందుకుని చివరికి వెళ్లిపోతుంది. తరవాత రెండవది ముందుకొస్తుంది. అది వెనక్కి పోగానే తరవాతది ముందుకొస్తుంది. ఇలా సాగుతుం దీ వ్యవహారం.

నిమిషానికి రెండు సార్లు ఇవి నీటి నుండి పైకి వస్తుంటాయి. ఒక్కోసారి అయిదారు నిమిషాల వరకూ నీళ్లలో ఉండగలవు. ఇవి సముద్రాలలో వేయి అడుగుల లోతుకు పోయి వెంటనే పైకి తిరిగి రాగలవు. ఇవి నీటి పైభాగానికి వచ్చి కదలకుండా ఉండి, అర నిమిషానికోసారి తోకాడిస్తూ, కండ్లను 15 నుండి 30 సెకండ్లకో సారి తెరుస్తూ నిద్రపోతాయి. ఇవి చాలా వేగంగా ఈదగలవు.

దీని సహజీవనం చాలా గొప్పది. ఒక గాయపడిన డాల్ఫిన్‌ను ప్రాణాలకు తెగించి రెండు డాల్ఫిన్లు కాపాడిన సంఘటనలు కలవు. మునిగిపోతున్న మనుష్యుల్ని రక్షించడం, నీటిలో తేలిన శవాన్ని మూతితో ఒడ్డుకు నెట్టడం ఇవి సాధారణంగా చేస్తుంటాయి!

పుట్టిన వెంటనే ఇవి చూడగల, వినగల శక్తి కలిగున్నాయి. తల్లి పిల్లలను కొన్ని వారాలు సాకుతుంది. పిల్ల తల్లి పాలు తాగుతుంది. పుట్టిన రెండు వారాల వరకు ప్రతి 26 నిమిషాల కో సారి పాలు తాకుతుంది. గమ్మత్తేమిటంటే 'దెల్లి' పోట్లోకి ఉప్పునీరు నిమ్మాత్రం ప్రవేశించదు. తల్లి నుండి పిల్ల సైగలు చేయడం, చిన్న శబ్దాలు చేయడం, కదలడం, ఇతర రకాల విషయాలు నేర్చుకుంటుంది. నాలుగేండ్ల తరవాత పిల్లలు కనే వయసు వీటికి వస్తుంది గానీ, ఆరేండ్ల వయసు వరకూ కనవు. ఇవి సాధారణంగా 15 నుండి 40 ఏండ్ల వరకూ జీవిస్తాయి.

ఇవి మనిషితోకూడా సంభాషించుపులు చేయగలవు. మనిషి తరవాత ఏ ఇతర జంతువుకన్న ఇవే తెలివైనవని పరిశోధనల వల్ల తేలుతుంది.

**ప్రకృతి**

---

చేసుకుని— అదే నేను చేసిన తప్పు! నీ లాంటి రాక్షసుణ్ణి పెళ్లాట్టం కన్నా— . . . నేను రాక్షసుణ్ణా? రాజ్యం! నిజం చెప్పు! నేను రాక్షసుణ్ణా?. . .

"వాది ఎరుపులో రూపాయి."

"అయ్! గడ్డంబాబు రెడ్‌లో రూపాయి. ఇంకెవరయినా ఉన్నారా, సార్! 'కమాన్, సార్!' 'బంద్!'— 'షూట్' చేయండి, సార్! నా చేతికి ఇచ్చాడు బాణాన్ని. నా చేతులు వణుకుతున్నాయి.

ఛీ! వదులు, నా జుత్తు వదులు. ఇంటి ఆడదాన్ని కొడుతున్నావ్ సిగ్గు లేదా —లేదు, సిగ్గు లేదే! నిన్ను పెళ్లి చేసుకోగానే పోయింది. ఎప్పుడూ నీ ఏడుపు గొట్టు మొహం చూడలేక పోయింది. తే! ఆ గొలుసు ఇలా తే! నే నివ్వను,. అంతకన్నా నన్ను చంపేసి ఏ నూతిలోనో పారేయండి. పారేస్తాను!. . . ఒక్క తోపు— రాజ్యం తిన్నగా నూతిగట్టు మీద— పిల్లల ఏడుపు. . .

"కమాన్, సార్! షూట్ చేయండి."

వణుకుతున్న చేతిని, బాణాన్ని ఎత్తాను. ఎన్నో రంగులు— పీలం, ఆకుపచ్చ, తెలుపు, ఎరుపు— బోర్డంతా ఎరుపు, రక్తం!

చంపుతావా? నిజంగా చంపుతావా? అవును, నిజంగా చంపేస్తాను. నీ పీక పిరగడ చేస్తాను. నువ్వు చచ్చేవేగాని— వదులు, వస్నాదులు, అరుస్తాను. . . కేకలు!. . . నోర్మూయ్! ముయ్!. . . గొంతు పట్టుకొని, గొంతు నొక్కి. . . అరుపు ఆగిపోయింది— కనీ పెరిగిపోతాంది. ఏం కనిపించటం లేదు. మెదుగంటా రక్తం! రక్తం!. . .

బోర్డంతా రక్తం!

ఎక్కడికో విసిరాను.

రాజ్యం! నూతిలో!. . . అరుపులు . . . కేకలు. . . ఏడుపులు. . .

"రెడ్! లక్కీ రెడ్! లక్కీ హాండ్!" అరుస్తున్నాడు. ★